# పాత రెవిన్యూ కార్యాలయం వద్ద బీజేపీ నాయకుల నిరసన

## నూతన రెవిన్యూ కార్యాలయ భవనం నిర్మించాలి: బీజేపీ నాయకుల డిమాండ్.



నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 13. నర్సంపేట పట్టణ నడిబొడ్డున ఉన్న పాత రెవిన్యూ కార్యాలయం స్థానంలో వెంటనే నూతన భవనం నిర్మించి, కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పాత రెవిన్యూ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. గత కొంతకాలంగా పాత రెవిన్యూ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో సుమారు ఏడాది క్రితం కార్యాలయాన్ని పట్టణంలోని గ్రెయిన్ మార్కెట్ ప్రాంతానికి తరలించారు. దీంతో కుల, ఆదాయ తదితర ధ్రువపత్రాలు, రెవిన్యూ సంబంధిత పనుల కోసం ప్రజలు సుమారు రెండు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని నాయకులు తెలిపారు. సరైన రవాణా సౌకర్యాలు లేక వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కార్యాలయం దూర ప్రాంతానికి మారడంతో చాలామంది ప్రజలకు కార్యాలయం ఎక్కడ ఉందో కూడా తెలియని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నర్సంపేట పట్టణ నడిబొడ్డున ఉన్న పాత రెవిన్యూ కార్యాలయ స్థలంలో నూతన భవనాన్ని నిర్మించి, తహసీల్దార్ కార్యాలయాన్ని తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్, జిల్లా ఓబీసీ మన్ కీ బాత్ కార్యదర్శి కొంపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అమీనాబాద్ సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి



చెన్నారావుపేట ఆగస్టు 13 ( వుదయం ప్రతినిధి. ) చెన్నారావు పేట మండలం మాణిక్యం తండా మృతని కుటుంబాన్ని అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని బోడ మాణిక్యం తండాకి చెందిన బోడ శివ నిన్న విద్యుత్ ప్రమాదానికి గురై మరణించగా ఆయన స్వగృహానికి చేరుకున్న సొసైటీ చైర్మన్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు భూక్య మైబు సింగ్ రాథోడ్ గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ ధర్మ తండా సర్పంచ్ బోడ రవి మాణిక్యం తండా పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్ ఉప్పరి కొమురయ్య ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ భూక్య బాలాజీ సుమన్ నాయక్ సురేష్ నర్సింహా కోరే అశోక్ మండల రవి అన్నే బోయిన అనిల్ కాజా పాషా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కుమార్ ని కలిసిన ఎన్ హెచ్ ఎం నేతలు




వరంగల్, ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి) : ఎంజీఎం ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రామ్ కుమార్ ని జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూపరింటెండెంట్‌కు పూలబొకే అందజేసి అభినందించారు.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు మరియు ఇతర పరిస్థితులపై నూతన సూపరింటెండెంట్‌తో చర్చించారు.

సూపరింటెండెంట్ స్పందన:

ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని డాక్టర్ రామ్ కుమార్ ఈ సందర్భంగా వెల్లడించారు.

?ఈ కార్యక్రమంలో చీఎవీ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, హనుమకొండ జిల్లా AITUC అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి యాదవ్, పంకేర్ల కుమారస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం...






కోరుట్ల ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ ( ఎన్ ఎం బి ఏ) 100 వారాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వినూత్న కార్యక్రమాలు వేగవంతంగా సాగుతున్నాయి మత్తు పదార్థాల రైతు సమాజ నిర్మాణమే లక్ష్యంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రత్యేక అవగాహన సదస్సులు పోటీలు నిర్వహిస్తున్నారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఎన్ఎంబీఏ అంబాసిడర్ చందా నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు ముఖ్యంగా ఆరవ తరగతి జనరల్ ఆల్ఫా కిడ్స్ కు డ్రాయింగ్ కు డ్రాయింగ్ చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు

చిన్నతనం నుంచే డ్రగ్స్ రైతభారత్ భావజాలాన్ని పెంపొందించేందుకు విద్యార్థులు తమ ప్రతిపాదో తయారుచేసిన చిత్రాలు అందరిని ఆకట్టుకున్నాయి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా పిల్లలు వేసిన వర్ణ చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి గంగాధర్ విద్యార్థులు వేసిన చిత్రాలను పరిశీలించి వారి సృజనాత్మకతను సామాజిక స్పృహను ప్రత్యేకంగా అభినందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజాన్ని పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రధానమంత్రి చేపట్టిన 100 వారాల ప్రణాళిక ఎంతో కీలకమైందని పేర్కొన్నారు చిన్నారులు చిన్నప్పటి నుంచి ఇలాంటి అవగాహన కల్పించడం వల్ల భవిష్యత్తులో నషా ముక్త్ భారత్ సాధన సులువు అవుతుందని తెలిపారు సామాజిక బాధ్యతతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ ఎం బి ఏ అంబాసిడర్ చందా నాగరాజు కృషిని ప్రధానోపాధ్యాయులు గంగాధర్ కొనియాడారు

# నర్సరీ మొక్కలను సద్వినియోగం చేసుకోవాలి గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్.



చెన్నారావుపేట ఆగస్టు. 13. ( వుదయం ప్రతినిధి ) చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో ఈ రోజు గ్రామంలోని నర్సరి మొక్కలను ఇంటింటికి గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ పంపిణీ చేసారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీ మొక్కలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకువాలని మొక్కలను ప్రతి ఒక్క కుటుంబం ఇంటి వద్ద నాటుకొని మొక్కలని సంరక్షించుకోవాలని వారు సూచించారు..పర్యావరణ పరి రక్షణ ప్రతి వ్యక్తి బాధ్యత అని మొక్కలను పెంచడం వలన వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీను గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ మాజీ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక రామక్క మాలోత్ సాయి కుమార్ బాధవత్ రవి గణేష్ కరెడ్ల అనూష చిలుక రవళి గ్రామ పంచాయతి సిబ్బంది కరెడ్ల రాజు బోనగిరి కొమ్మాలు మేడి ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత గుండె పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి.

## డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి.



నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 13.గ్రీన్ స్టార్ హాస్పిటల్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా యశోద సోమాజిగూడ, హైదరాబాద్ వారి సహకారంతో గ్రీన్ స్టార్ హాస్పిటల్‌లో శుక్రవారం ఉచిత కార్డియాక్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చిన్న వయసులోనే షుగర్, బీపీ వంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. వాటిని ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకోకపోతే గుండెపై ప్రభావం చూపి గుండెపోటు వచ్చే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. బీపీ, షుగర్ ఉన్నవారితో పాటు ఇతరులు కూడా కొలెస్ట్రాల్, గుండెకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 2డి ఎకోతో పాటు వివిధ గుండె పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు గ్రీన్ స్టార్ హాస్పిటల్‌లో క్యాంపు నిర్వహించనున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి కోరారు.

# రేగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా పున్నశీ .రవి. నియామకం.



భూపాలపల్లి ఆగస్టు 13 వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పున్నశీ. రవిని నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పున్నశీ. రవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమించినందుకు గాను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు పార్టీ అధిష్టానికి మరియు జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కి మరియు నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న పుట్ట కు ఘన స్వాగతం



మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ ఆహ్వానం

మహాదేవపూర్:ఆగస్టు 13(వుదయం ప్రతినిధి) విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి చేరుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదన్న కు మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాసరావు, అన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, పొలుసాని వంశీవర్ధన్ రావు తదితరులు పాల్గొని పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో సన్మానించారు. నాయకులు మాట్లాడుతూ మంథని ప్రజల తరపున విదేశాల్లో గుర్తింపు తెచ్చిన పుట్ట మదన్న సేవలను కొనియాడారు.

# ప్రకృతి ఒడిలో... బంజారా గుండెల్లో 'తీజ్' సంబరాలు

- దూపతండ లో అంబరాన్నంటిన వేడుకలు
- తొమ్మిది రోజుల కఠిన నిష్ట, భక్తిభావంతో తీజ్ పండుగ



పర్వతగిరి, ఆగస్టు 13 ( వుదయం ప్రతినిధి ):భారతీయ సంస్కృతిలో పండుగంటే కేవలం పిండివంటలు, కొత్త బట్టలు మాత్రమే కాదు.. అది ప్రకృతితో మమేకమయ్యే ఒక మహోత్సవం. అందులోనూ గిరిజన జీవన విధానం, వారి ఆచారాలు అడుగడుగునా ప్రకృతి ఆరాధననే చాటుతుంటాయి. బంజారుల (లంబాడీల) ఆత్మబంధానికి, అచ్చమైన సంస్కృతికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన 'తీజ్' పండుగ వేడుకలు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని దూప తండ లో అత్యంత కనులపండువగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి.

**తొమ్మిది రోజుల తపస్సు**

**మొలకల సాగు**

గిరిజన సాంప్రదాయంలో 'తీజ్' కేవలం ఒక పండుగ కాదు, ఇదొక పెద్ద తంతు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో ఈ వేడుకలను అత్యంత నిష్టతో నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో తండాలోని పెండ్లి కాని యువతులు ప్రధాన కర్తలుగా వ్యవహరిస్తారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పూజా కార్యక్రమంలో భాగంగా.. యువతులు స్వచ్ఛమైన మట్టిని సేకరించి, వెదురు బుట్టల్లో నవధాన్యాలను (ముఖ్యంగా గోధుమలను) విత్తుతారు. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో నిష్టతో నీరు పోస్తూ, ఆ మొలకలు (తీజ్) పచ్చగా ఎదిగేలా కంటికి రెప్పలా కాపాడుకుంటారు. ఈ తొమ్మిది రోజులూ తండాలోని యువతులు ఉపవాసాలు ఉంటూ, సేవ్‌లాల్ మహారాజ్‌ను భక్తిశ్రద్ధలతో కొలుస్తారు.

**కంక బుట్టల ప్రత్యేకత**

పెళ్లికాని యువతుల ఆకాంక్షలుతీజ్ ఉత్సవంలో ఏర్పాటు చేసే కంక బుట్టల సంఖ్య తండాలోని, అలాగే పండుగకు హాజరయ్యే బంధువుల పెళ్లికాని ఆడపడుచుల సంఖ్యకు సమానంగా ఉంటుంది.

ప్రతి కంక బుట్టను ఒక పెళ్లికాని కన్యకు ప్రతిరూపంగా భావిస్తూ ఆమె శుభ భవిష్యత్తు, సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు, బంజారా సమాజ సంక్షేమానికి ప్రతీకగా పూజిస్తారు.తొమ్మిది రోజుల తీజ్ వ్రతాన్ని ఆచరించే పెళ్లికాని ఆడపడుచులు తమకు మంచి జీవిత భాగస్వామి లభించాలని దేవతలను, ప్రకృతిని మనసారా ప్రార్థిస్తారు.

# విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## .టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్



పెద్దవంగర, ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి):విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పెద్దవంగర మండల శాఖ డిమాండ్ చేసింది. దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు తాహసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుఎస్పిసి నాయకులు సోమారపు ఐలయ్య, ఎర్ర వెంకన్న, చిక్కాల సతీష్ , గొడిశాల దేవదాస్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న ఆరు డిఏలు మంజూరు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,హెల్త్ కార్డుల ద్వారా అన్ని ఆసుపత్రులలో వైద్య సౌకర్యం కల్పించాలని, ఉద్యోగుల బదిలీలు పదోన్నతులకు సంబంధించిన షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీలకు ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలుగా పదోన్నతి పొందే అవకాశం కల్పించాలని,జీవో నెంబర్ 25 ను సవరించాలని, డిఎస్సీ 2008 కాంటాక్ట్ ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం చేయాలని విజ్ఞప్తి చేశారు... ఉపాధ్యాయులకు సంబంధించిన 29 డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈనెల 19న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామన్నారు కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వల్లాల శ్రీనివాస్, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యుఎస్పిసి మండల నాయకులు రమేష్ దయాకర్, లక్ష్మయ్య వెంకటేశ్వర్లు , రాజు, యుగేందర్, మురళి తదితరులు పాల్గొన్నారు

# శ్రావణ మాస ముఖ్య పండగల కరపత్ర ఆవిష్కరణ...

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్



కోరుట్ల ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రావణమాస ముఖ్య పండగల కరపత్రాన్ని గురువారం వాసవి కళ్యాణ భవనంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్ అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి వచ్చే నెల 14వ తేదీ వరకు ఆర్యవైశ్య సంఘం లో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చౌదరి సూర్యకాంత్ కోశాధికారి ఎలిమి బుచ్చన్న దేవాలయ చైర్మన్ పడిగల పవన్ గౌరవాధ్యక్షులు నీలి కాశీనాథం మంచాల జగన్ మోటూరి రాజేంద్రప్రసాద్ మీడియా కోఆర్డినేటర్ జిల్లా శ్రీనివాస్ వివిధ వాడకట్టు సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ల దరఖాస్తు చివరి తేదీ ఆగస్టు 31




కోరుట్ల ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వితంతు ఒంటరి మహిళ గౌడ చేనేత వికలాంగుల డయాలసిస్ పైలేరియా పెన్షన్ల కొరకు కొత్త దరఖాస్తు తీసుకొనుటకు ఆదేశించారు కావున నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వారు తేదీ 31 8 2026 వరకు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించవలెను తేదీ 31 8 2026 తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవని కావున దరఖాస్తుదారులు ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొని అర్హత గల పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర తెలిపారు ఇట్టి పెన్షన్లు పొందుటకు అర్హత వివరములు జతపరచడమైనవి

# తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించిన ఐఎన్ టియుసి శంకర్ రావు




మంచిర్యాల,ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి): గత కొద్దిరోజులుగా కొన్ని పత్రికలలో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ తన ఉద్యోగం వదిలేసానని ఇల్లు ఖాళీ చేసే వెళ్లిపోయానని చేస్తున్న ప్రచారాన్ని ఐ యన్ టి యుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ సీనియర్ ఉపాధ్యక్షులు శంకర్రావు తీవ్రంగా ఖండించారు తన ప్రతిష్ట ను దెబ్బతీసే ఉద్దేశంతోనే కొందరు స్వార్థపూరిత తప్పుడు వార్తలను ప్రచారం చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు ఇంటి నుండి కొంత సామాను ఇప్పటికే షిఫ్ట్ చేశారంటూ కొన్ని పత్రికలను అడ్డుపెట్టుకొని అసత్య వార్తలు ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు తప్పుడు వార్తలు రాసేవారు నా ఇంటికి వచ్చి వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించి వారు చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని తేలితే వెంటనే కార్మిక లోకానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు కొందరు స్వార్థపూరిత వ్యక్తులు తమ వ్యక్తిగత లబ్ధి కోసం తన పరువు కుటుంబ పరువు ప్రతిష్ఠ దెబ్బతీసేలా కుట్రలతో నిరాధార వార్తలు ప్రచారం చేయడం సరికాదని దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నాన ని శంకర్రావు స్పష్టం చేశారు కుట్రదారులు ఎన్ని కుయుక్తులు పండించిన తనపై ఎన్ని తప్పుడు వార్తలు రాయించిన కార్మికుల్లో తనకున్న విశ్వాసం ఆదరణ ఏమాత్రం తగ్గబోదని ఆయన స్పష్టం చేశారు గత నాలుగు దశాబ్దాలుగా కార్మిక క్షేత్రంలో పనిచేస్తూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నానని తెలిపారు తనపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై మరియు సంబంధిత వర్గాలపై చట్ట పరంగా చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభిస్తున్నామని ఇకపై తమ ప్రతిష్టకు భంగం కలిగించే అసత్య ఆరోపణలు వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది అని హెచ్చరించారు

# పోటీ పరీక్షల పుస్తకాలకు రూ.1,51,000/- విరాళం



కామారెడ్డి, ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పాఠకుల సౌకర్యార్థం పుస్తకాల కొనుగోలుకై కామారెడ్డి పట్టణానికి టౌన్ బిల్డర్ శ్రీనివాస్ (చిగులపల్లి) - కిరణ్మయి దంపతులు రూ. 1,51,000/- (అక్షరాల ఒక లక్ష యాభై ఒక వేల రూపాయలు) గురువారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, గ్రంథాలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. అడగగానే విరాళం అందజేసిన టౌన్ బిల్డర్ శ్రీనివాస్, (చిగులపల్లి) కిరణ్మయి దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాల ఆవిష్కరణ



మంచిర్యాల,ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి):లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ మరియు సన్ రైజ్ హాస్పిటల్స్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో 16వ తారీకు ఆదివారం భవన నిర్మాణ సంఘం ఎన్టీఆర్ నగర్ లో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం భవన నిర్మాణ సంఘం ఎన్టీఆర్ నగర్ లో విడుదల చేశారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరంలో మధుమేహం రక్తపోటు ఈసీజీ కిడ్నీ సంబంధించిన పరీక్షలు ఊపిరితిత్తుల పరీక్షలు దంత వైద్య పరీక్షలు వినికిడి పరీక్షలు నిర్వహించడంతో పాటు జనరల్ మెడిసిన్ హోమియోపతి మరియు చిన్న పిల్లల వైద్య నిపుణులు సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని చేసుకోవాలని కోరారు ముఖ్యంగా 50 సంవత్సరాల పైబడి న వారు తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి పొరలు ఉన్నవారిని గుర్తించి అర్హులైన వారిని 19 వ తారీకు కరీంనగర్లోని రేకుర్తి ఐ హాస్పిటల్ కు ఉచిత బస్సు సౌకర్యంతో పంపించిభోజన వసతి కల్పించడంతో పాటు ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించి అనంతరం తిరిగి అదే బస్సులో మంచిర్యాలకు తీసుకురావడం జరుగుతుందని వివరించారు ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ కార్యదర్శి లయన్ డాక్టర్ వేణు కోశాధికారి లయన్ లత జెట్టి రీజియన్ చైర్ పర్సన్ లయన్ చక్రధర్ రావు లయన్ డాక్టర్ కిరణ్ కుమార్ లయన్ డాక్టర్ సుగుణాకర్ రెడ్డి లయన్ సత్యం లయన్ శ్రీనివాసరావు లయన్ రామచందర్ లయన్స్ క్లబ్ సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన.

ఏడిఏ శ్రీనివాస్.



ఖానాపురం, ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి):ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితి వల్ల రైతులు ఆరుతడి పంటలపై అవగాహన కలిగి ఉండాలి నర్సంపేట ఏడీఏ శ్రీనివాస్ రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని రాగంపేట, కొత్తూరు, రంగాపురం, బుధరావుపేట, కొత్తిమాటుతండా, కీరియాతండాతో పాటు పలు గ్రామాలలోని రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈఓ లు, ఆశాదీప్, అంకుశవలి, వినోద్, మహేందర్
ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట పొలాలకు పాకాల సరస్సు నీటిని విడుదల చేయాలి

- పాకాల సరస్సులో ప్రస్తుతం 18.9 ఇంచులకు చేరిన నీటిమట్టం.
- గోదావరిలో నీళ్లు పారుతున్న ప్రాజెక్టు మోటార్ల నడపడంలో నిర్లక్ష్యం ఎందుకు.
- నియోజకవర్గ ఎమ్మెల్యేకు అధికారులకు ముందు చూపు లేకపోవడం రైతులకు ఇబ్బందులు.
- మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.



ఖానాపురం, ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి)గోదావరిలో నీళ్లు పారుతున్న రామప్ప పాకాల ప్రాజెక్టు మోటర్లు నడపడంలో ముందుచూపు లేకపోవడం నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిగాని, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఎమ్మెల్యే ను అధికారులను బిఆర్ఎస్ పార్టీ పక్షాన రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాజీ ఎంపీపీ మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే నేటి వరకు పాకాల సరస్సు పూర్తిస్థాయిలో రామప్ప పాకాల ప్రాజెక్టు ద్వారా వచ్చే నీళ్లతో సరస్సు నింపడంలో నిర్లక్ష్యం వహించారని తెలుపుతూ, తక్షణమే పాకాల సరస్సు నీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలను కాపాడాలని ఎమ్మెల్యేను ఇరిగేషన్ శాఖ అధికారులను పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలుపుతూ, సరస్సులో ప్రస్తుతం 18.9 అంగ్లాలకు పాకాల సరస్సు నీటిమట్టం చేరిందని తెలుపుతూ, గతంలో ఇంతకంటే తక్కువ ఉన్నపుడు పాకాల సరస్సు నీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలకు సమృద్ధిగా పాకాల సరస్సు నీటిని అందించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దని తెలుపుతూ, తక్షణమే ఒకటి రెండు రోజుల్లో పాకాల సరస్సు నీటిని విడుదల చేయకపోతే పార్టీ పక్షాన రైతులతో కలిసి తూములులేపి రైతుల పంట పొలాలకు పాకాల సరస్సు నీటిని అందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు వల్లేపు శ్రీనివాస్, కోరే సుధాకర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మాద్రాజు వెంకన్న, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఎస్ కే యాకూబ్ పాషా, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రాజశేఖర్, నాయకులు తక్కెళ్ళపల్లి రమేష్, భూక్య వెంకన్న, బాదావత్ బాలకిషన్, జాటోత్ బాలునాయక్, నేలమరి నాగరాజు, ఎస్కే మౌలానా, అన్యబోయిన శ్రీనివాస్, తరాల శ్రీను, నాగుల్ మీరా, మర్రి రామస్వామి, నాగరాజు, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

లక్షెట్టిపేట, ఆగస్టు 13 (వుదయం న్యూస్): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు1, స్టాటిస్టిక్స్1 అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ మహాత్మ సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీ సంబంధిత సబ్జెక్టులో కనీసం 55% మార్కులు కలిగి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉన్నా అర్హులే అన్నారు. నెట్, సెట్, పీహెచ్డీ కలిగిన వారికి, ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 18 వరకు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 19న జరిగే డెమోకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు.

# బేజుగం చెరువు తండాలో ఉచిత వైద్య శిబిరం



నాగిరెడ్డిపేట,వుదయం: మండలంలోని బేజుగం చెరువు తండా, ఎర్రకుంట తండా గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎర్రకుంట తండా అంగన్వాడీ పాఠశాల వద్ద ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు జ్వరం, డెంగ్యూ, మలేరియా పరీక్షలతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం ఆరోగ్య పరిరక్షణపై వైద్య సిబ్బంది ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో మేలని సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో బేజుగం చెరువు తండా సర్పంచ్ మాలావత్ భాస్కర్ నాయక్, ఉప సర్పంచ్ పిక్లా నాయక్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలతో పాటుాాచీవీ సంధ్యారాణి, హెల్త్ సూపర్వైజర్ సుహాసిని, మీనూ అజేయ్ పాల్గొని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు.

# మృతురాల చిత్రపటానికి పూలమాల వేసే శ్రద్ధాంజలి.

యువజన కాంగ్రెస్ నాయకులు.



ఖానాపురం, ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి):
మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన నోముల యశోదమ్మ ఇటీవలె అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలీ చిత్రపటానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, యూత్ నాయకులు అక్రమ్, లింగన్న , నజీర్, మహేష్, శివచారి, తరుణ్, అస్లాం, రాజు, వంశీ, యోగి, ఇనాం, మురళి. జిల్లోజ్ ప్రశాంత్. ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కట్కం అశోక్ నియామకంపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు

## నూతన మండల అధ్యక్షుడికి ఘన సన్మానాలు





మహాదేవపూర్:ఆగస్టు 13(వుదయం ప్రతినిధి):మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కట్కం అశోక్ నియమితులైన నేపథ్యంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపదరావు విగ్రహం వద్ద వేడుకల ఏర్పాటుచేసి ముందుగా అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ జెండాలు చేతపట్టి, బాణసంచా కాల్చి, తీపి పంచి అశోక్ కు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కట్కం అశోక్ గత రెండు దశాబ్దాలుగా పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి అశోక్ కృషి చేస్తారని, ప్రజా సమస్యలపై ముందుండి పోరాడతారని అన్నారు. యువకులకు, కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇచ్చి పార్టీని ముందుకు నడిపిస్తారని ఆకాంక్షించారు. కట్కం అశోక్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ జెండాను మరింత ఎత్తుకు ఎగురవేస్తామని కార్యకర్తలు పేర్కొన్నారు. మరోవైపు నూతనంగా అధ్యక్షుడిగా నియమితులైన అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో మండల అధ్యక్షునిగా నియామకము అవడం జరిగిందని నూతన ఉత్సాహంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభించే విధంగా అహర్నిశలు కృషి చేస్తానని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందే విధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీనుబాబు తోపాటు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రవెల్లి విలాస్ రావు,చల్ల తిరుపతి, అస్రార్ ఖురేషి, చల్ల సమ్మిరెడ్డి,వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, తుంగల శ్రీజ సంతోష్, మంచినీళ్ల దుర్గయ్య, కామెడీ శ్రీనివాస్ రెడ్డి, షకీల్, మోతె సాంబం, బుర్రి శివరాజ్, ముక్తేష్, సదయ్య చారి, గుడాల



శ్రీనివాస్, పోలు మొండయ్య, లేతకారి రాజబాబు, అయితే తిరుపతిరెడ్డి, ఆకుతోట సుధాకర్, మానేం మహేష్, వామన్ రావు, ఆకుల రాజయ్య, మేకల శంకరమ్మ, తోపాటు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భోజనం వసతులు అందించాలి





భూపాలపల్లి ఆగస్టు 13(వుదయం విలేకరి)
విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వెరుగైన భోజనం, వసతులు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని
జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అధికారి నాగసాగర్ తెలిపారు. గురువారం మేడిపల్లి, మహదేవ్పూర్, కాళేశ్వరం ఆశ్రమ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వసతులు, పాఠశాలల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాలల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భోజనం, వసతులు, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.
మహదేవ్పూర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన డీటీడీఓ, భోజన నాణ్యత, అమలు చేస్తున్న కామన్ మెనూపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.
మూడు పాఠశాలల్లో కామన్ మెనూ సక్రమంగా అమలు అవుతున్నట్లు, ఉపాధ్యాయులు రూపొందించిన లెసన్ ప్లాన్స్ సంతృప్తికరంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల మధ్య సమన్వయం బాగుందని, పాఠశాలల్లో సానుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన సందర్భంగా వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, విద్యార్థులందరూ సంతోషంగా ఉన్నట్లు గుర్తించినట్లు డీటీడీఓ నాగసాగర్ తెలిపారు.
పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# TSCPSEU మండల నూతన కార్యవర్గం ఏర్పాటు



నాగిరెడ్డిపేట,వుదయం : TSCPSEU మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంట ఎల్లారెడ్డి, జనరల్ సెక్రటరీ మోహన్ భగవత్, పాత అధ్యక్షుడు సీహెచ్ అవినాష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కొండ సబాత్ కృష్ణ, జనరల్ సెక్రటరీగా అధినారపు అరుణ్కుమార్, ట్రెజరర్గా పాతూరి శంకర్, అసోసియేట్ ప్రెసిడెంట్గా బి. దేవయ్య, ఉమెన్ అసోసియేట్ ప్రెసిడెంట్గా టి. వాసవి, వైస్ ప్రెసిడెంట్గా కోడ కృష్ణయ్యలను ఎన్నుకున్నారు. సెక్రటరీగా కె. అరవింద్, సభ్యులుగా వై. దిగంబర్, జి. చిరంజీవి, కె. ఉదయ్ కిరణ్, ఈ. నరేష్, డి. అశోక్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సీపీఎస్ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

# మొగుళ్లపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఎండి రఫీ. నియామకం.



భూపాలపల్లి ఆగస్టు 13 వుదయం ప్రతినిధి.
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎండి రఫీని నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎండి రఫీ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమించినందుకు గాను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి మరియు జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కి మరియు నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# వ్యవసాయ కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం




అశ్వారావుపేట ,
ఆగస్టు 13, (వుదయం ప్రతినిధి)

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో హర్ ఘర్ తిరగ్ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు మరియు వ్యవసాయ బోధన మరియు బోధనేతర సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.
అనంతరం అసోసియేట్ డీన్ డా. హేమంత కుమార్ గారు పరిశుభ్రత ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు. తదుపరి బాలుర మరియు బాలికల వసతి గృహాలను శుభ్రం చేస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ మరియు సిబ్బంది హాజరై, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లను అభినందించి ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో. డాక్టర్ నీలిమ డాక్టర్ రమేష్ ప్రొఫెసర్ శివ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫొటోగ్రాఫర్ వీరగోని హరీష్‌కు ఘన సన్మానం!

– వరంగల్ జర్నలిస్టులకు గర్వకారణం
హనుమకొండ టౌన్,
ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి) :



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో "బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు" సాధించిన ఆంధ్రజ్యోతి దినపత్రిక డిప్యూటీ చీఫ్ ఫోటోగ్రాఫర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు వీరగోని హరీష్‌ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఘనంగా సత్కరించింది.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హరీష్‌ను శాలువాతో కప్పి, జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ... "జాతీయ స్థాయిలో అవార్డు సాధించి వరంగల్ ప్రెస్ క్లబ్ కీర్తిని పెంచిన హరీష్‌కు అభినందనలు. ఇప్పటికే ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న ఆయన, రానున్న రోజుల్లో మరెన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొళ్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం కుమార్, బొడిగె శ్రీను, అల్లం రాజేష్ వర్మ, యంసాని శ్రీనివాస్‌జాయింట్ సెక్రెటరీలు సంపేట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, పోడిచెట్టి విష్ణువర్ధన్‌కార్యవర్గ సభ్యులు: జనగాని ఆంజనేయులు, ఎండి నయీమ్ పాష, కమటం వేణు గోపాల్, నన్నపనేని భరత్ కుమార్, మంచాల రాజు, బలువారి విజయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న దాస్యం వినయ భాస్కర్

* ఘనంగా స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు, శ్రేణులు
* ఎస్ఐఆర్ కార్యాలయం సందర్శన.. కార్యకర్తల యోగక్షేమాల విచారణ

కాజీపేట,
ఆగస్టు 13(వుదయం ప్రతినిధి) :

దర్గా ఉర్సు ఉత్సవాల సందర్శనకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ కు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గౌరవప్రదంగా ఘన స్వాగతం పలికారు. దర్గా ఉత్సవాల సందర్శన అనంతరం, మాజీ డివిజన్ ఉపాధ్యక్షులు రామోజు శ్రీనాథ్ ఆధ్వర్యంలో వినయ భాస్కర్ స్థానిక ఎస్ఐఆర్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాల వివరాలను, నిర్వహణను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం, అక్కడకు చేరుకున్న స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో వినయ భాస్కర్ ఆప్యాయంగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలోరామకృష్ణ (డివిజన్





ఇంచార్జ్) 48వ డివిజన్ సీనియర్ నాయకులు: హరినాథ్, రమేష్, ప్రేమ్, గౌరీ శంకర్, శ్రీను
మరియు ఇతర ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా కొండా కరుణాకర్



వరంగల్ క్రైం
, ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి) :

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ప్రాంగణంలో పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా ముగిశాయి. కమిషనర్ ఎన్. శ్వేత ఆదేశాల మేరకు నోడల్ అధికారి అదనపు డిసిపి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో మొత్తం 110 మంది అధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
నూతన కార్యవర్గ అధ్యక్షులు కొండా కరుణాకర్ (కానిస్టేబుల్ ధర్మసాగర్ P.S) - 17 ఓట్ల మెజార్టీతో విజయం ఉపాధ్యక్షులు బి. సతీష్ (R.I), బి. శరత్ కుమార్ (R.S.I)
ప్రధాన కార్యదర్శి ఇ. వీరభద్ర రావు (S.I దామెర)సంయుక్త కార్యదర్శి టి. నరేష్ (కానిస్టేబుల్ కాజీపేట)కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్. ప్రవీణ్ కుమార్ (A.R కానిస్టేబుల్)
కోశాధికారి: బి. నరేష్ (కానిస్టేబుల్ పాలకుర్తి) ఈసీ సభ్యులు ఎం. తులసి, సి.హెచ్. మహేందర్ యాదవ్, ఏ. రమేష్, ఎన్. ప్రవీణ్, ఎం.డి. తాజుద్దీన్, పి. సర్వేష్.
ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీపీ ఎన్. శ్వేత, నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాకతీయ ఇన్ఫ్రా టెక్ ఓ మోసపు వెంచర్!

హసన్ పర్తి
ఆగస్టు13 (వుదయం ప్రతినిధి):

హసన్ పర్తి మండల పరిధిలోని దళితులకు చెందిన భూమిని ఓ మాజీ ఎమ్మెల్యే అండదండలతో ఓ ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, అన్యాయంగా భూమిని కాకతీయ ఇన్ఫ్రా టెక్ పేరుతో మోసపు వెంచర్ ఏర్పాటు చేశారని బాధిత దళితులు ఆరోపించారు. గురువారం ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో గల కాకతీయ ఇన్ ఫ్రా టెక్ వెంచర్ వద్ద బాధిత దళితులు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భాధిత దళితులు మాట్లాడుతూ.... హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన దళితులమైన తమకు హసన్ పర్తి మండల పరిధిలో సర్వే నెంబర్ 119/ఏ, 119/B లలో ఉమ్మడి ఆస్తి (భూమి ) కలదని తెలిపారు. ఇట్టి భూమి మేకల పుల్లయ్య పేరున 1954 నుండి 1980 వరకు పట్టదారుగా కొనసాగుతూ వచ్చారని,కాగా పుల్లయ్య మనుమడమైన మేకల దుర్గయ్య పేరుపై రెవెన్యూ రికార్డు ఎలా మారిందో తెలియదని తెలిపారు.ఈ విషయంలో హసన్ పర్తి గ్రామంలో కుల పెద్దలు, సమక్షంలో మేకల పుల్లయ్య వారసులందరి మధ్య మేకల దుర్గయ్య వారసులు మేకల సదనందం వారి కుటుంబ సభ్యులకు పంచాయతీ చేసిన క్రమంలో పైన పేర్కొబడిన సర్వే నెంబర్ లో ఉన్న భూమి నాలుగు వాటాదారులకు సమానంగా పంచుకోవాలని నిర్ణయించి తీర్మానం



చేయడం జరిగిందని తెలిపారు.దానిలో మేకల సదానందం కుటుంబ సభ్యులను మేకల పుల్లయ్య వారసులందరూ సంతకాలు చేయడం జరిగిందని,అప్పుడు మేకల సదానందం కుట్రపూరితమైన ఆలోచనతో మేకల పుల్లయ్య వారసుల మధ్యకు వచ్చి ఇప్పుడున్న భూమి మా తాత పేరు ఉన్నది కాబట్టి అలానే ముందుకెళ్లి సమస్య పరిష్కారం చేసుకుందామని పెద్దల మధ్య తీర్మానం చేసుకొన్న తర్వాత మోసం చేయాలనే ఉద్దేశ్యం తో మా కుటుంబ సభ్యులకు తెలియకుండా కాకతీయ ఇన్ ఫ్రా టెక్ పేరిట భూకబ్జా దారులను కలుపుకొని మా అందరి వాటకు చెందిన భూమిని కాజేయాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. వారసులకు అన్యాయం చేసి భూభకాసురులకు పట్టం : దుర్గయ్య కుమారుడైన మేకల సామెల్ కుమారుడు మేకల సదానందం అక్రమంగా తన పేరు మీద పట్టా చేసుకుని మిగతా రక్త బంధువులకు అన్యాయం చేసి,వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అండదండలతో రామంచ రమేష్ బాబు,కరుణాకర్ రెడ్డి భూకబ్జా దారులకు అప్పగించి అన్యాయంగా ఆక్రమించారని ఆరోపించారు. వీరు కోర్టులను, రెవెన్యూ శాఖలను మోసం చేస్తున్నారని,ఇందుకు సంబంధించిన అన్ని ఆధారాలు చూపెట్టిన అధికారులు, కలెక్టర్, "కూడా" అధికారులు పట్టించుకోవడం లేదని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ భూమి సమస్య పై కోర్టులో కేసు పెండింగ్ ఉన్నా, అధికారులు భూకబ్జా దారులకు అన్ని విధాల సహకరిస్తూ కటిక పేదరికాన్ని అనుభవిస్తున్న దళితులమైన తమకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేకల సదానందంకు ఏ ఆధారాలతో భూమి పట్టా చేశారో తెలుపాలని, ఉన్న సర్వే నంబర్లకు బై నెంబర్ ఎలా చేశారని సమాచార హక్కు ప్రకారం (ఆర్ టి ఐ ) అడిగితే? అందుకు సంబంధించి మా దగ్గర సమాచారం అందుబాటులో లేదని అధికారులు సమాధానం ఇచ్చారని తెలిపారు.ఈ భూమి సమస్య పై హన్మకొండ జిల్లా కోర్టులో సుమారు పది కేసులు, హైకోర్టులో కూడా కేసులు పెండింగులో ఉన్నాయని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందని బాధితులు తెలిపారు.తాము కూడా మేకల పుల్లయ్య వారసులమని మేకల సదానందం కాకతీయ ఇన్ ఫ్రా టెక్ వాళ్ళ ఇద్దరు మీద హైకోర్టులో కేసు వేయడం జరిగిందని,గత మూడు నెలలగా తాము ఈ భూమిపై పోరాటం చేస్తున్నామని తెలిపారు. కోర్టు హెచ్చరిక బోర్డు ఏర్పాటు : ఇట్టి భూమికి సంబంధించిన సమస్య కోర్టు పరిధిలో కేసు పెండింగ్ లో ఉందని కేసు నెంబర్ తో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దయచేసి ప్రజలు ఎవరు కాకతీయ ఇన్ ఫ్రా టెక్ వాళ్ళు మోసం చేసి ఏర్పాటు వేసిన ఫ్లాట్లను కొనవద్దని ప్రజలకు విన్నవించుకున్నారు. ఆమరణ దీక్ష చేపడతాం : ఇకనైనా అధికారులు స్పందించకపోతే తాము కుటుంబ సభ్యులతో కలిసి ప్రతి ఒక్క ఆఫీసుని చుట్టుముడుతామని, అధికారులు స్పందించకపోతే,తాము ఆమరణ దీక్ష, లేదా బలన్మరణానికి అయినా సరే తెగించి పోరాడుతామని, న్యాయం జరగకపోతే తమ కుటుంబాలకు చావే శరణ్యమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత దళిత కుటుంబ సభ్యులు మేకల సాంబయ్య, శ్రీనివాస్, అశోక్, బాబు, బాలయ్య, వినయ్, పుల్లయ్య, లసుమయ్య వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పరకాల అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డికి సూటి ప్రశ్నలు.



ప్రజలకు కావాల్సింది ప్రచారం కాదు.. అభివృద్ధి : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్.

పరకాల
ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి):

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 16న పరకాల నియోజకవర్గ పర్యటనకు రానున్న నేపథ్యంలో పరకాల ప్రజల తరఫున పలు ప్రశ్నలు, డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకువస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ అన్నారు. గురువారం పరకాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అమ్మ అశోక్ డిమాండ్ చేశారు. ఆసుపత్రి భవనానికి రంగులు వేసి ప్రారంభోత్సవం చేయడం మాత్రమే కాకుండా, పూర్తిస్థాయి వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బంది, మౌలిక వసతులను సమకూర్చాలని కోరారు. 100 పడకల ఆసుపత్రి కేవలం పేరుకే పరిమితం కాకుండా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు.అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో దాదాపు 90 శాతం నిర్మాణం పూర్తయిన పరకాల మోడల్ మార్కెట్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయినప్పటికీ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురాకపోవడంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో పరకాల నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఎంతవరకు అమలు చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చారిత్రక పరకాల పట్టణానికి తగిన స్థాయిలో సమగ్ర అభివృద్ధి చేపట్టి రహదారులు, డ్రైనేజీ, మార్కెట్లు, వైద్యం, విద్య, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని కోరారు."ముఖ్యమంత్రి గారు మీ నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నారో, అదే చిత్తశుద్ధితో చారిత్రక పరకాలను కూడా అభివృద్ధి చేయాలి. మాటలు కాదు.. ప్రజలకు కనిపించే విధంగా పనులు కావాలి" అని అమ్మ అశోక్ అన్నారు.
ఎన్నికల హామీలను అమలు చేయకుండా కేవలం ప్రచార కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలకే పరిమితం కావడం సరికాదన్నారు. ఇప్పటికైనా పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు."పరకాల ప్రజలకు కావాల్సింది ప్రచారం కాదు.. అభివృద్ధి. ప్రారంభోత్సవాలు కాదు.. పూర్తిస్థాయి సేవలు. హామీలు కాదు.. అమలు" అని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి తరఫున డిమాండ్ చేస్తున్నట్లు అమ్మ అశోక్ తెలిపారు. కార్యక్రమంలో గుడికందుల శివ, గొట్టే అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై గంటన్నర పాటు రాస్తారోకో



బీటీ రోడ్డు వేయాలని కాసులాబాద్ గ్రామస్తుల ఆందోళన
* గుంతల రోడ్డుతో తరచూ ప్రమాదాలు
* నాయకుల తీరుపై గ్రామస్తుల అసహనం
* పోలీసుల హామీతో ఆందోళన విరమణ

దుబ్బాక,
ఆగస్టు 13, వుదయం:

తమ గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామం వద్ద కాసులాబాద్ గ్రామస్తులు గురువారం జాతీయ రహదారిపై గంటపాటు రాస్తారోకో చేపట్టారు. దీంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. హబ్సిపూర్ నుండి కాసులాబాద్ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు వర్షాలతో గుంతలమయంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. 15 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డుకు ఇప్పటివరకు మరమ్మతులు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతల రోడ్డు కారణంగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని వాపోయారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే నాయకులు గెలిచిన తర్వాత పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేశారు. రోడ్డు అధ్వానంగా మారిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై గ్రామస్తులు మండిపడ్డారు. రోడ్డు వేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.విషయం తెలుసుకున్న మిరుదొడ్డి, దుబ్బాక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. గ్రామస్తులు భీష్మించుకొని కూర్చోవడంతో కొద్దిసేపు పోలీసులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

# నీట్, జేఈఈ ఉచిత లాంగ్‌టర్మ్ కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

బీసీ గురుకుల సంస్థ ప్రిన్సిపాల్ సుగుణ శ్రీ

నాగర్ కర్నూల్ రూరల్,
ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి):



నీట్, జేఈఈ-2027 ఉచిత లాంగ్‌టర్మ్ కోచింగ్‌కు తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల సంస్థ దరఖాస్తులను ఆహ్వానిస్తోందని సంస్థ ప్రిన్సిపాల్ సుగుణ శ్రీ తెలిపారు.ఇంటర్ 2026లో పూర్తి చేసిన బీసీ విద్యార్థులు ఈ నెల 16వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అర్హతల వివరాలు: గ్రామీణ ప్రాంత విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలకు, పట్టణ ప్రాంత విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించకూడదు.ఎంపికైన విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యంతో పాటు నీట్, జేఈఈ పరీక్షలకు లాంగ్‌టర్మ్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన బీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుగుణ శ్రీ కోరారు.

# స్వర్గీయ లక్ష్మారెడ్డి 27వ వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలి...




B.R.S.మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ .....

వుదయం న్యూస్
శివ్వంపేట ఆగస్ట్ 13....

ప్రజల హృదయాలలో స్థిర స్థాయిలో నిలిచిపోయిన దివంగత నేత, శివ్వంపేట మాజీ జెడ్పిటిసి వాకిటీ లక్ష్మారెడ్డి 27 వ వర్ధంతి వేడుకలు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో జరగనున్నాయని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన శివంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. ఈ నెల 15 న శివ్వంపేట మాజీ జడ్పీటీసీ వాకిటి లక్ష్మారెడ్డి వర్ధంతి వేడుకలను లక్ష్మారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నర్సాపూర్లో రక్తదానం శిబిరం నిర్వహించడం జరుగుతుందని, రక్తదానం మహాదానమని, ఇకముందు కూడా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా చదువులో మంచి నైపుణ్యం ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు విద్యా వికాస్ అవార్డులను అందించడం జరుగుతుంది కాబట్టి నియోజవర్గ పరిధిలోని మెరిట్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో రావాలని ఆయన సూచించారు. ఈ నెల 15 న ఉదయం 9 గంటల నుంచి లక్ష్మారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ రక్తదాన శిబిరానికి జిల్లాలోని సర్పంచులు, లక్ష్మారెడ్డి అభిమానులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని రమణ గౌడ్ కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, గూడూరు ఉప సర్పంచ్ వెంకటేష్, నాయకులు లక్ష్మీ నరసయ్య తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులకు 20 శాతం తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి జూపల్లి



50 మందికి సొంత ఖర్చుతో స్కూటీలు పంపిణీ హామీ

కొల్లాపూర్,
ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి):

ఇళ్లు లేని నిరుపేద దివ్యాంగులందరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఎన్‌పీఆర్‌పీ ఇండియా నాయకులు గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. కొల్లాపూర్‌లో మంత్రిని కలిసి దివ్యాంగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.దివ్యాంగుల భవన్‌కు స్థలం కేటాయించడంతో పాటు దివ్యాంగులకు స్కూటీలు అందించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఇందిరమ్మ ఇళ్లలో 20 శాతానికి తగ్గకుండా దివ్యాంగులకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే 50 మంది దివ్యాంగులకు సొంత ఖర్చుతో స్కూటీలు అందిస్తామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు.

# అమాయకుల బియ్యాన్ని మింగేస్తున్న రేషన్ డీలర్?



* మరణించిన వారి, పెళ్లైన కుమార్తెల పేర్లపై బియ్యం నిలిపివేసి తనే కాజేస్తున్నాడని ఆరోపణలు

దౌల్తాబాద్
ఆగస్టు 13(వుదయం) :

దౌల్తాబాద్ మండలం మాచిన్పల్లి మదిర గ్రామపంచాయతీ పరిధిలోని శేరిల్ల గ్రామ రేషన్ దుకాణంలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయంటూ లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. కొత్తగా పెళ్లైన కుమార్తెల పేర్లపై వచ్చే బియ్యం, కుటుంబ సభ్యుడు మరణించిన తర్వాత కూడా కుటుంబానికి రావాల్సిన బియ్యాన్ని లబ్ధిదారులకు ఇవ్వకుండా రేషన్ డీలర్ తన వద్దే ఉంచుకుంటున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అమాయక ప్రజల అవగాహన లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని ఈ వ్యవహారం కొనసాగిస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన మామిండ్ల నాగరాజు రేషన్ డీలర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. లబ్ధిదారుల కథనం ప్రకారం, ఎవరైనా కుటుంబ సభ్యుడు మరణించినా లేదా ఇంట్లో కుమార్తె వివాహం జరిగి అత్తారింటికి వెళ్లినా, సంబంధిత కుటుంబానికి రావాల్సిన బియ్యాన్ని నిలిపివేస్తూ "పైనుంచి కట్ అయ్యాయి... ఇక మీకు రావు" అంటూ డీలర్ సమాధానం చెబుతున్నాడని ఆరోపిస్తున్నారు.మరణించిన కుమారుడి బియ్యం నిలిపివేత?శేరిల్ల గ్రామానికి చెందిన రేణుక కుమారుడు 2020లో మరణించాడు. అనంతరం కుటుంబ సభ్యులకు 2023 వరకు రేషన్ బియ్యం అందించిన డీలర్, ఆ తర్వాత 2023 నుంచి 2025 నవంబర్ వరకు రావాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా తన వద్దే ఉంచుకున్నాడని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. దీనిపై ప్రశ్నించగా స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని వారు చెబుతున్నారు.పెళ్లైన కుమార్తె పేరుతోనూ ఇదే పరిస్థితిగ్రామానికి చెందిన పుష్పవ్వ కుమార్తెకు దాదాపు ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. వివాహం జరిగిన తర్వాత రెండు నెలలు మాత్రమే బియ్యం ఇచ్చి, అనంతరం నిలిపివేశాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కారణం అడగగా, "పెళ్లయిన తర్వాత బియ్యం రాదు... ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ బెదిరింపులకు దిగినట్లు ఆరోపించారు.ప్రశ్నిస్తే బెదిరింపులే!రేషన్ బియ్యం ఎందుకు ఇవ్వడం లేదని అడిగిన లబ్ధిదారులకు "పైనుంచి కట్ అయ్యాయి", "ఇంకా మీకు వస్తాయా?", "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ డీలర్ దబాయిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో చాలామంది నిరుపేద కుటుంబాలు భయంతో నోరు మెదపలేక పోతున్నాయని స్థానికులు అంటున్నారు. సమగ్ర విచారణకు డిమాండ్ఈ వ్యవహారంపై పౌరసరఫరాల శాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. అర్హులైన లబ్ధిదారులకు అందాల్సిన బియ్యం నిజంగా ఎవరికిచ్చారో, ఎక్కడికి వెళ్లిందో తేల్చి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# నూతన సీసీ డ్రైనేజీ పనులను పరిశీలించిన

వైస్ చైర్మన్ మాల నర్సింహులు

అయిజ
ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం లోని అయిజ మున్సిపాలిటీ 8వ వార్డు గాజులపేట కాలనీ, తెలంగాణ చౌరస్తాలో చేపడుతున్న నూతన సీసీ డ్రైనేజీ పనులను మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు, ఏఈ రాజశేఖర్ పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన పాత సీసీ డ్రైనేజీని తొలగించి, ప్రజలకు మెరుగైన డ్రైనేజీ సౌకర్యం కల్పించేందుకు నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ ఆదేశాల మేరకు కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాల నర్సింహులు మాట్లాడుతూ.. డ్రైనేజీ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కాంట్రాక్టర్ మాదన్నకు సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కు ఉపయోగపడే మౌలిక వసతుల పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడవద్దని పేర్కొన్నారు.

# చిన్న తాండ్రపాడులో వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

అయిజ
ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి)

గద్వాల జిల్లా ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు గురువారం భక్తిశ్రద్ధలతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మహేశ్వరమ్మ-సుధాకర్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రభావతి-వినోద్, ఐజ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. మహేష్ నాయుడు హాజరై భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం ద్వారా ఆయన ఆశయాలు, బోధనలు, సేవలను స్మరించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. వాల్మీకి మహర్షి ఆదర్శాలను యువతకు, భవిష్యత్ తరాలకు పరిచయం చేయడంలో విగ్రహం కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, వాల్మీకి సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు

**కోహీర్ ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి)**

కోహీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ధన్ ఫౌండేషన్ CFL కోఆర్డినేటర్ సంపూర్ణ ఆధ్వర్యంలో డిజిటల్ భద్రత మరియు ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇటీవల పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్ మోసాలు, సైబర్ నేరగాళ్లు అవలంబిస్తున్న రకరకాల పద్ధతులపై విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించారు.

డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా ఎలా వినియోగించుకోవాలి, UPI లావాదేవీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఓటీపీ (OTP), పిన్ (PIN) వంటి వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులతో పంచుకోకూడదని స్పష్టం చేశారు.

అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్ మరియు సందేశాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు అత్యంత ఆసక్తిగా పాల్గొని, డిజిటల్ లావాదేవీలపై తమకున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. డిజిటల్ భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం నింపడానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడిందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కార్యక్రమం లో దన్ పౌండేషన్ బృందం పాల్గొన్నారు.



# గీతంలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ



**నూతన విద్యార్థులను స్వాగతించిన స్కూల్ ఆఫ్ బిజినెస్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యుమానిటీస్**

**పటాన్చెరు (వుదయం):**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ బిజినెస్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 202627 బ్యాచ్ కు ఘనంగా ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించి, నూతన విద్యార్థులను ఘనంగా స్వాగతించాయి.సంగీతం, నృత్యం, స్కిట్లు, ర్యాంప్ వాక్ లు, విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో గీతం ప్రాంగణమంతా కళకళలాడింది. ఫుడ్ స్టాల్స్, ఆటలు, ఫోటోబూత్ లు పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఫ్రెషర్స్ కు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, తోటి విద్యార్థులు, సీనియర్లతో మమేకమవ్వడానికి ఒక అవకాశాన్ని కల్పించాయి.

విద్యార్థులు నేర్చుకోవడానికి, ఒకరితో ఒకరు మమేకమవ్వడానికి, తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, చిరస్మరణీయమైన జ్ఞాపకాలను నిర్మించుకోవడానికి ప్రోత్సహించే ఉత్సాహభరితమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించాలనే గీతం నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.తమ విశ్వవిద్యాలయ ప్రయాణానికి ఒక చిరస్మరణీయమైన ఆరంభాన్ని అందించినందుకు ఫ్రెషర్స్ తమ సీనియర్లకు కృతజ్ఞతలు తెలియజేయడంతో, ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# సంగారెడ్డి పట్టణం లో మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ



**రాజీవ్ గాంధీ విగ్రహాలను ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి**

**- జగ్గారెడ్డి, నిర్మల**

**సంగారెడ్డి వుదయం**

రేపు సంగారెడ్డి పట్టణానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్న విషయం తెలిసిందే. సంగారెడ్డి పట్టణం లోని ఐబీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ గార్ల విగ్రహాలను ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. గురువారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డిలు విగ్రహాలు నెలకొల్పిన స్థలాన్ని అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించారు. సీఎం చేతులమీదుగా విగ్రహ ఆవిష్కరణ జరుగుతున్న నేపథ్యం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఏర్పాట్లను అధికారులకు సూచించారు. విగ్రహ ఆవిష్కరణ సమయం లో సీఎం తో పాటు ఎవరెవరు పాల్గొంటారో అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి అంజనేయులు, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, నాయకులు రఘు గౌడ్,జార్జ్, కూన సంతోష్,కిరణ్ గౌడ్, మహేష్, శ్రీకాంత్, ప్రవీణ్ , సందీప్ రెడ్డి, మొగులయ్య, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలకు దూరంగా ఉండాలి



**దౌల్తాబాద్ ఆగస్టు 13 (వుదయం):**

ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌల్తాబాద్‌లో విద్యార్థి కౌన్సిలర్ బి. శివ కుమార్ ఆధ్వర్యంలో 'వ్యసన ముక్త్ భారత్' లక్ష్యంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లక్ష్య నిర్దేశం, లక్ష్య సాధనపై దిశానిర్దేశం చేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాపిత బ్రహ్మకుమారీలు సంధ్యారాణి, గిరిరాజు, యాదగౌడ్, చక్రపాణి హాజరై మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు, వ్యసనాలకు దూరంగా ఉంటే ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతూ ఉన్నత లక్ష్యాలను సాధించగలరని తెలిపారు. యువత కుటుంబ ఆనందానికి, దేశ భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ మధుశ్రీ వాస్తవ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, అలాంటి విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మంగ్త నాయక్, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, కె. శ్రీనివాస్, దయానంద్, నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి, లక్ష్మీనారాయణ, పవన్‌తో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





# రైతు సంక్షేమానికే ప్రభుత్వ ప్రాధాన్యత

**2 కోట్లతో నిర్మించిన గోదాములు, ఆయిల్ మిల్, వాటర్ ప్లాంట్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**

**తెలకపల్లి ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి):**

రైతు సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని చిన్న ముద్దునూరులో గురువారం ఆయన పి.ఎ.సి.ఎస్ 2 కోట్లతో నూతనంగా నిర్మించిన గోదాములు, అగ్రి అవుట్‌లెట్స్, కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్, మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను భద్రపరచడానికి గోదాములు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అంతేకాకుండా రైతులకు రుణాలు, పండించిన పంటను కొనుగోలు చేయడంతో పాటు, స్వచ్ఛమైన నీరు, నూనె వంటి ఉత్పత్తులను అందించడానికి పి.ఎ.సి.ఎస్ పూనుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.

ఈ దేశంలో 70 శాతం మంది వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్నారని తెలిపారు. అందుకే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. తెలకపల్లి పి.ఎ.సి.ఎస్ దినదినాభివృద్ధి చెంది రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఆయన అభినందించారు. పి.ఎ.సి.ఎస్ ద్వారా రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి ఉన్నతాధికారులు కూడా తగిన సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ రిజిస్ట్రార్ పరిమళా దేవి, ఆర్.ఎం శార్దుల్ జాదవ్, డి.సి.ఓ రఘునాధరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, వైస్ చైర్మన్ జంగయ్య, డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మధు, ఎన్.సి.డి.సి ఆర్.ఎం శ్రీనివాస్, డి.జి.ఎం రమేష్, ఏ.డి.ఏ పూర్ణచందర్ రెడ్డి, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, సీఈవో ధర్మవీర్, సర్పంచులు యాదవ రెడ్డి, పులిపాటి శ్రీనివాసులు, చంద్రశేఖర్, రుక్సాన, మాజీ ఎంపీపీ రాములు, మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, సుఖ జీవన్ రెడ్డి, మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో అనుమతులకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం?

**245 గజాల స్థలంలో 320 గజాల నిర్మాణం.. పంచాయతీ అధికారుల మౌనం.**

**నాలుగు నెలలు గడిచినా ఆర్టీఐ సమాచారానికి స్పందన కరువు**

**గ్రామపంచాయతీ రికార్డుల్లో ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్లు లేవా?**

**కొండాపూర్ వుదయం**

మండలంలోని మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఓ ఇంటి నిర్మాణం వ్యవహారం వివాదాస్పదంగా మారింది. 245 గజాల స్థలంలో సుమారు 320



గజాల్లో ఇంటి నిర్మాణం చేపట్టినట్లు ఫిర్యాదుదారు ఆరోపిస్తున్నారు. నిర్మాణానికి గ్రామపంచాయతీ నుంచి అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎంత విస్తీర్ణానికి అనుమతి ఇచ్చారు? అనుమతులకు అనుగుణంగానే నిర్మాణం జరిగిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని ఫిర్యాదుదారు పేర్కొంటున్నారు. అంతేకాకుండా, ఇంటి నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, పంచాయతీ రికార్డులు తదితర వివరాలను సమాచార హక్కు చట్టం కింద కోరినప్పటికీ నాలుగు నెలలు గడిచినా అధికారులు సమాచారం ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్లు గ్రామపంచాయతీలో అందుబాటులో ఉన్నాయా? లేవా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రికార్డులు ఉంటే ఆర్టీఐ దరఖాస్తుకు సమాచారం ఎందుకు ఇవ్వలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**విచారణ ఎప్పుడు?**

245 గజాల స్థలంలో 320 గజాల నిర్మాణం జరిగిందన్న ఆరోపణలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరిగిందా, పంచాయతీ రికార్డుల్లో సంబంధిత డాక్యుమెంట్లు ఉన్నాయా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.ఆర్టీఐ సమాచారాన్ని నాలుగు నెలలుగా ఎందుకు ఇవ్వలేదు? నిర్మాణంపై ఫిర్యాదు వచ్చినా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

# ఎస్సీ/ఎస్టీ న్యాయవాదులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవిలో అవకాశం కల్పించాలి

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌లకు ఎస్సీ/ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ వినతి**

**గద్వాల ఆగస్టు 13 (వుదయం కరస్పాండెంట్)**

జోగులాంబ గద్వాల జిల్లాలో అర్హత, అనుభవం కలిగిన ఎస్సీ/ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన న్యాయవాదుల్లో ఒకరిని జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ/ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్లను కలిసి వినతిపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. గద్వాల ప్రాంతం జిల్లా ఏర్పడినప్పటి నుంచి, అంతకు ముందు సుమారు 50 సంవత్సరాలుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవిలో ఎస్సీ/ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన అర్హత, అనుభవం కలిగిన న్యాయవాదులకు అవకాశం దక్కలేదని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ/ఎస్టీ వర్గాలకు చెందిన పలువురు న్యాయవాదులు న్యాయవాద వృత్తిలో విశేష అనుభవం, ప్రతిభ కలిగి ఉన్నారని తెలిపారు.

సామాజిక న్యాయాన్ని కాపాడేందుకు అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం అవసరం అని వారు పేర్కొన్నారు. జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవి అత్యంత కీలకమైన బాధ్యతతో కూడుకున్నదని, ఈ పదవికి అర్హత, అనుభవం ఉన్న ఎస్సీ/ఎస్టీ న్యాయవాదుల్లో ఒకరికి అవకాశం కల్పించడం ద్వారా సామాజిక న్యాయానికి మరింత బలం చేకూరుతుందని అన్నారు.

ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, న్యాయశాఖ మంత్రి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అర్హత కలిగిన ఎస్సీ/ఎస్టీ న్యాయవాదిని జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించేలా ప్రభుత్వంపై తగిన స్థాయిలో చొరవ చూపాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌లను కోరారు.



ఎస్సీ/ఎస్టీ న్యాయవాదులకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించే విషయంలో ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించి, తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ/ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలకు దూరంగా ఉండాలి

**దౌల్తాబాద్ ఆగస్టు 13 (వుదయం):**

ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌల్తాబాద్‌లో విద్యార్థి కౌన్సిలర్ బి. శివ కుమార్ ఆధ్వర్యంలో 'వ్యసన ముక్త్ భారత్' లక్ష్యంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లక్ష్య నిర్దేశం, లక్ష్య సాధనపై దిశానిర్దేశం చేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాపిత బ్రహ్మకుమారీలు సంధ్యారాణి, గిరిరాజు, యాదగౌడ్, చక్రపాణి హాజరై మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు, వ్యసనాలకు దూరంగా ఉంటే ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతూ ఉన్నత లక్ష్యాలను సాధించగలరని తెలిపారు. యువత కుటుంబ ఆనందానికి, దేశ భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ మధుశ్రీ వాస్తవ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, అలాంటి విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మంగ్త నాయక్, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, కె. శ్రీనివాస్, దయానంద్, నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి, లక్ష్మీనారాయణ, పవన్‌తో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు చేశారు.. రోడ్డు బాగు చేయడం మరిచారు!

**కొత్త బస్టాండ్ ముందు గుంతలతో వాహనదారుల అవస్థలు.. ట్రాఫిక్ జామ్‌తో మరింత ఇబ్బందులు**

**గద్వాల ఆగస్టు 13 (వుదయం బ్యూరో)**

సమస్యను పరిష్కరించామనుకున్న మున్సిపల్ సిబ్బంది.. మరో సమస్యను సృష్టించి వెళ్లిపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గద్వాల కొత్త బస్టాండ్ సమీపంలో వాటర్ పైప్‌లైన్ లీకేజీతో గత మూడు రోజులుగా ఇబ్బందులు ఎదురవుతుండగా, మున్సిపల్ సిబ్బంది బుధవారం మరమ్మతులు పూర్తి చేశారు. అయితే పైప్‌లైన్ మరమ్మతులు పూర్తయ్యాయి.. కానీ రోడ్డు మరమ్మతులు మాత్రం మరిచిపోయారంటూ వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పైప్‌లైన్ లీకేజీని సరిచేసిన అనంతరం రోడ్డును పూర్తిస్థాయిలో పునరుద్ధరించకుండా నామమాత్రంగా మట్టితో పూడ్చి వదిలేయడంతో భారీ వాహనాల రాకపోకలతో అక్కడ పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక కొత్త బస్టాండ్ ముందు వన్‌వే రహదారి కావడంతో గుంతల



కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోందని స్థానికులు, వాహనదారులు చెబుతున్నారు. రద్దీ సమయంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోందని వాపోతున్నారు. లీకేజీని సరిచేసిన మున్సిపల్ సిబ్బంది రోడ్డును ఎందుకు పూర్తిస్థాయిలో పునరుద్ధరించలేదని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న విషయం అధికారుల దృష్టికి వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీస్తున్నారు.

మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కొత్త బస్టాండ్ ముందు రోడ్డును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ జామ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

# చిన్నంబావి మండల వాల్మీకి నూతన కమిటీ ఎన్నిక

**మండల అధ్యక్షుడిగా ఎం స్వామి నాయుడు**

**మండల ఉపాధ్యక్షుడిగా జింకల కిరణ్ కుమార్**

**ప్రధాన కార్యదర్శిగా రమేష్ నాయుడు**

**చిన్నంబావి మండలం 13 (వుదయం రిపోర్టర్)**

వనపర్తి జిల్లా, చిన్నంబావి మండలంలో వాల్మీకి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల వాల్మీకి నాయకుల సమక్షం



లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. వాల్మీకి నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా ఎమ్. స్వామి నాయుడు (లక్ష్మీపల్లి), ఉపాధ్యక్షుడిగా జింకల కిరణ్ కుమార్ (పెద్దదగడ), కార్యదర్శిగా రమేష్‌నాయుడు (గడ్డబసాపురం) ఎన్నుకోడం జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కమిటీ అధ్యక్షుడు స్వామి నాయుడు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి, ఐక్యత, సంక్షేమం, కోసం కృషి చేయాలని లక్ష్యంతో ముందుకు వెళతానని, మండల వాల్మీకి గుడి అభివృద్ధికి మరియు మండల కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉమేష్ నాయుడు, రామ కృష్ణ, బాలకృష్ణ ,మండల నాయకులు సుధాకర్ నాయుడు, పెద్ద నరసింహ, జీవీకే నాయుడు, శ్రీను, సంజీవ నాయుడు, జింకల రమేష్, ఉపేందర్, కిషోర్, నాయుడు ఉషన్న నాయుడు, మోనేష్, భాను పరమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్‌లో కేర్ గివర్ ఉద్యోగాలు

**అర్హులకు బంగారు అవకాశం నెలకు రూ.1.86 లక్షల వరకు వేతనం.. రెండేళ్ల ఉద్యోగ ఒప్పందం**

**గద్వాల ఆగస్టు 13 (వుదయం కరస్పాండెంట్)**

విదేశాల్లో ఉద్యోగం పొందాలనుకునే తెలంగాణ యువతకు మంచి అవకాశం లభించింది. ఇజ్రాయెల్‌లో హోమ్ బేస్డ్ కేర్ గివర్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రశాంతి తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ఆధ్వర్యంలో ఈ నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు ఆమె ఒక ప్రకటనలో వెల్లడించారు.

**మహిళలకు 90 శాతం.. పురుషులకు 10 శాతం**

ఇజ్రాయెల్‌లో గృహ ఆధారిత సంరక్షకులుగా పనిచేసేందుకు 90 శాతం మహిళలు, 10 శాతం పురుషులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయస్సు 25 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.

**ఇవీ విద్యార్హతలు**

అభ్యర్థులు ANM, GNM, MPHW, డిప్లొమా ఇన్ పేషెంట్ కేర్ లేదా B.Sc నర్సింగ్ విద్యార్హత కలిగి ఉండాలి. ఇంటర్మీడియట్ స్థాయిలో ఆంగ్ల భాషపై నైపుణ్యం ఉండటంతో పాటు, గుర్తింపు పొందిన భారతీయ అధికార సంస్థ నుంచి నర్సింగ్‌లో గుర్తింపు పొందిన లేదా పర్యవేక్షణలో ఉన్న డిప్లొమా శిక్షణ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలి.

అదేవిధంగా రిజిస్ట్రేషన్ అనంతరం కనీసం రెండేళ్ల నర్సింగ్ అనుభవం కలిగి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు.

**నెలకు రూ.1.86 లక్షల వరకు వేతనం**

ఎంపికైన అభ్యర్థులకు నెలకు సుమారు 5,880.02 NIS, భారతీయ కరెన్సీలో సుమారు రూ.1.86 లక్షల వరకు వేతనం లభించే అవకాశం ఉందని తెలిపారు. ప్రారంభ ఉద్యోగ ఒప్పందం రెండేళ్ల కాలానికి ఉంటుందని పేర్కొన్నారు.

విదేశాల్లో ఉపాధి అవకాశాలను ఆశిస్తున్న అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రశాంతి సూచించారు.

సంప్రదించాల్సిన వివరాలు

ఫోన్: 0835524946

ఈమెయిల్: tomcomglobal@gmail.com

అర్హత ఉన్న అభ్యర్థులు తమ CVలను పై ఈమెయిల్‌కు పంపించి, మరిన్ని వివరాల కోసం సంబంధిత నంబర్‌లో సంప్రదించాలని అధికారులు సూచించారు.

# శ్రావణమాసం సందర్భంగా మహాస్వామివారికి ఘన సన్మానం

**సదాశివపేట: వుదయం**

శ్రావణమాసం సందర్భంగా సదాశివపేటలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ కాశీ సింహనాదేశ్వర శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామి వారిని వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమాజం ఎడ్ల బజార్ అధ్యక్షులు గాంధీగా రాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్, అడ్వకేట్ తదితరులు మహాస్వామివారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం అధ్యక్షులు గంధిగరాజు మాట్లాడుతూ, మహాస్వామివారి ఆశీస్సులు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని, వారి ఆధ్యాత్మిక సేవలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమాజ సభ్యులు బసవరాజు, సిందోల్ రవి, బిక్కునూరు సురేష్, కాళిగా వైద్యనాథ్,z కాశీట్టి రమేష్, దేశెట్టి శేఖర్, మోకెల శేఖర్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్, మహేష్‌స్వామి పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలి



**ఎస్ఎఫ్ఐ చలో కలెక్టరేట్ విజయవంతం**

**నారాయణపేట ఆగస్టు13 (వుదయం ప్రతినిధి)**

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు అందాల్సిన రూ.10,814 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతమైంది. జిల్లా నలుమూలల నుండి వందలాది మంది విద్యార్థులు తరలివచ్చి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, రాష్ట్ర కమిటీ నాయకుడు నరహరి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గత కొన్ని ఏళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కళాశాలల యజమాన్యాలు ఫీజుల కోసం ఒత్తిడి తెస్తుండటంతో అనేక మంది విద్యార్థులు చదువులను మధ్యలోనే ఆపేసే పరిస్థితి దాపురించిందన్నారు.

పెండింగ్‌లో ఉన్న రూ. 10,814 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ఏకకాలంలో విడుదల చేయాలన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీల బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిధులు విడుదల చేయకపోతే, విద్యార్థి లోకాన్ని ఏకం చేసి రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల బాధ్యులు, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వక్ఫ్ దుకాణాలలో స్థానికులకు మాత్రమే అవకాశం కల్పించాలి

**ముస్లిం అడ్వైజరీ కమిటీ అధ్యక్షులకు వినతిపత్రం**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వక్ఫ్ బోర్డు స్థలాల్లో దుకాణాల కేటాయింపులో స్థానికులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని ముస్లిం మైనార్టీ యువకులు గురువారం డిమాండ్ చేశారు.

ముస్లిం అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ మక్సూద్‌కు వినతిపత్రం అందజేసిన యువకులు... వక్ఫ్ కాంప్లెక్స్ వెనుక భాగంలో ఎక్స్టెన్షన్లకు అనుమతులు ఇవ్వవద్దని, స్థానికులను కాదని ఇతర ప్రాంతాల వారికి దుకాణాలు కేటాయించవద్దని కోరారు.

ప్రస్తుత కాంప్లెక్స్ కమిటీ కార్యాలయాన్ని తరలించవద్దని, వెనుక భాగంలో చేపట్ట తలపెట్టిన 'యు టైప్' కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపట్టవద్దని తెలిపారు. నాగనూలు రోడ్డులోని కాంప్లెక్స్ స్థలంలో 10 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న దుకాణాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, డిపాజిట్ చేసిన వారికి దుకాణాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మహమ్మద్ నసీర్, మహమ్మద్ హస్సేన్, మహమ్మద్ గౌస్, సాజిద్, నిజాం, అహ్మద్ బాబాజీర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణమాసం సందర్భంగా మహాస్వామివారికి ఘన సన్మానం



**సదాశివపేట:వుదయం**

శ్రావణమాసం సందర్భంగా సదాశివ పేటలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ కాశీ సింహనాదేశ్వర శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామివారిని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్ప నర్సిములు మాట్లాడుతూ మహాస్వామివారి ఆశీస్సులు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని, వారి ఆధ్యాత్మిక సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో సమాజ సభ్యులు మహేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలకు అపూర్వ స్పందన



**నారాయణపేట ఆగస్టు13 (వుదయం ప్రతినిధి)**

నేటి పోటీ ప్రపంచంలో చదువు తోపాటు విద్యార్థుల్లో దాగి ఉన్న జ్ఞానంతోపాటు ప్రతిభను వెలికి తీసి వారి మేధస్సు గుర్తించేందుకు ఎంతగానో క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఆర్ట్ కల్చర్ ఇరిటేజ్ (ఇన్ ట్యాక్ )జిల్లా కన్వీనర్ హరి నారాయణ్ బట్టడ్ అన్నారు. గురువారం అశోక్ నగర్ లయన్స్ క్లబ్ భవనంలో ఇన్ ట్యాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో 90విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో గెలుపు పొందిన విజేతలకు స్వాతంత్ర్యదినోత్సవం రోజున బహుమతులు అందిస్తామన్నారు. అనంతరం పోటీలో పాల్గొన్నా విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలొ లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవి గౌడ్ ,సాయినాథ్ ,జనార్ధన్ ,సురేందర్ చారి ,వారియర్స్ అకాడమి సభ్యులు శాంత ,జాఫర్ ,ఉపాధ్యాయులు మోహన్ ,ఆంజనేయులు ,నవిత తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌తో రైతులకు ఇబ్బందులు



**పాలమూరు నీటిని పాలమూరు రైతులకే ఇవ్వాలి**
**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగం శశిధర్‌రెడ్డి**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగం శశిధర్‌రెడ్డి అన్నారు. గురువారం నాడు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక మంది రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం, ఫోన్లు ఉన్నవారికి యాప్‌ను ఎలా ఉపయోగించాలో తెలియకపోవడంతో యూరియా బుక్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గతంలో మాదిరిగా గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ అధికారులు ముందుగానే సేకరించి, పంటలకు అనుగుణంగా అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్నకు నగదులో తరుగు తీసి చెల్లిస్తున్నారని ఆరోపించారు. సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించినా ఇప్పటివరకు ఒక్క రైతుకూ అందలేదన్నారు.

**పాలమూరు నీటిని పాలమూరు రైతులకే ఇవ్వాలి**

గత 15 రోజులుగా శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తున్నా, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా నీటిని నేరుగా నల్గొండకు తరలిస్తున్నారని ఆరోపించారు. వెంటనే నీటి తరలింపు నిలిపివేసి పాలమూరు జిల్లా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అర్థం రవి, బాలగౌడ్, లక్ష్మయ్య, కురుమయ్య, సత్యం, భీముడు, అహ్మద్ పాష, కౌన్సిలర్ అర్జునయ్య, మూలింటి వెంకటేష్, సుబ్బయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి

**కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి, ఆగస్టు 13:-వుదయం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో, సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.గురువారం సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియం, మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐఎస్డబ్ల్యూఎస్ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఈ నెల 15న సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నందున, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, స్మార్ట్ రేషన్ కార్డుల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నందున, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సందర్భంగా ఐఎస్డబ్ల్యూ ఎస్పీ, డీఎస్పీ హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, సభా వేదిక, ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్, రాకపోకల మార్గాలు, సభా ప్రాంగణం తదితర అంశాలలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండి, పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్ పాండు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# హాస్టళ్లల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత జిల్లా కలెక్టర్

**నారాయణపేట ఆగస్టు13 (వుదయం ప్రతినిధి)**



నారాయణపేట జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలోని వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీ పై ఆయా వసతి గృహాల ప్రిన్సిపల్స్, ప్రత్యేక అధికారులు, వార్డెన్ల తో సమావేశం నిర్వహించారు.

**ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

ఇటీవల జిల్లాలోని ఎక్లాస్ పూర్ పాఠశాలలో జరిగిన పాము కాటు ఘటనను దృష్టిలో ఉంచుకుని హాస్టళ్ల పరిసరాల్లో పొదలు, చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, గదులు, నేలలు, గోడల్లోని రంధ్రాలను వెంటనే మూసివేయాలని సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డీవాటరింగ్ చేపట్టి నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాలికల హాస్టళ్లలో ఆర్ బీ ఎస్ కే బృందాల ద్వారా ఆరోగ్య పరీక్షలు, అనీమియా స్క్రీనింగ్ పూర్తి చేసి, విద్యార్థుల ఆరోగ్య వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా అవసరమైతే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని తెలిపారు.బాలికల హాస్టళ్లలో అనుమతి లేని వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధించి, సందర్శకుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆహార నాణ్యత, తాగునీరు, భవనాల నిర్వహణ, విద్యార్థుల భద్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట్ల సీ ఎస్ ఆర్ నిధులతో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు గురుకుల విద్యార్థులకు మెరుగైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చోట్ల కొత్త ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు, పనిచేయని ఆర్వో ప్లాంట్ల మరమ్మతులకు సీ ఎస్ ఆర్ ద్వారా ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.

**ఖాళీ సీట్లను వెంటనే భర్తీ చేయాలి**

జిల్లాలోని వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో ఉన్న ఖాళీ సీట్లను నిబంధనల ప్రకారం వెంటనే భర్తీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్ వారీగా, తరగతి వారీగా ఖాళీల వివరాలను సిద్ధం చేసి, కలెక్టరేట్ నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.

అర్హులైన విద్యార్థులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి అడ్మిషన్లు పూర్తి చేయాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట జోనల్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించి అప్రూవల్ తీసుకోవాలని, అయితే ఈ ప్రక్రియ వల్ల అడ్మిషన్లలో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు.విద్యార్థులు అందుబాటులో ఉండి గురుకులాల్లో సీట్లు ఖాళీగా ఉండే పరిస్థితి రాకుండా, అందుబాటులో ఉన్న అన్ని ఖాళీలను సకాలంలో భర్తీ చేయాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఫణి కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని ఐకమత్యంగా ఉంచే శక్తి త్రివర్ణ పతాకానిది

**బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్**
**దేశభక్తి నినాదాలతో 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీ**
**భారీ త్రివర్ణ జెండాతో వేలాది మంది విద్యార్థుల ప్రదర్శనలు**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 13 (వుదయం బ్యూరో):**



దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. దేశభక్తి భావనను చాటుతూ చేపట్టిన ఈ ర్యాలీలో వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాలను చేతుల్లో పట్టుకుని పట్టణమంతా జాతీయ స్ఫూర్తిని నింపారు.

'భారత్ మాతాకీ జై', 'వందే మాతరం' నినాదాలతో మారుమోగిన పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ జిల్లా కేంద్రంలోని ముఖ్య కూడళ్ల గుండా కొనసాగింది. ర్యాలీ సాగిన మార్గమంతా జాతీయ జెండాలతో అలంకరించబడి ఉండటంతో స్వాతంత్ర్య వేడుకల సందడి కనిపించింది. స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు ర్యాలీకి సంఘీభావం తెలిపారు సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ... "భారతీయ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడానికి, యువతలో దేశభక్తిని పెంపొందించడానికి తిరంగా ర్యాలీలు ఎంతగానో దోహదపడతాయి. ప్రతీ ఒక్కరూ తమ నివాసాలపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశ సమగ్రత మరియు ఐక్యతను చాటాలి. దేశాన్ని ఐకమత్యంగా ఉంచే శక్తి త్రివర్ణ పతాకానిది. ప్రతి ఇంటిపై జెండా రెపరెపలాడాలి.స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి పౌరుడు దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలి" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఇతర నాయకులు మాట్లాడుతూ దేశ ప్రగతి కోసం మరియు జాతీయ భావనను విస్తృతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.

ఈ ర్యాలీలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు, మహిళా మోర్చా నాయకురాళ్లు, యువజన మోర్చా నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ర్యాలీ ముగింపులో జాతీయ గీతాన్ని అందరూ కలిసి ఆలపించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సుబ్బారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శినాగేంద్రం గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు చెవ్వ ప్రమోద్ కుమార్,పోల్ దాస్ రాము, ఎలిమే రాము, గాడి సుధాకర్, తీగల శేఖర్, వారధి శ్రీను, చిక్కోటి చందు, యువజన మోర్చా నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి తిరంగా యాత్రను విజయవంతం చేయండి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్**

**నారాయణపేట టౌన్ ఆగస్టు13 (వుదయం ప్రతినిధి)**



ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా తీరంగా యాత్ర ను శుక్రవారం ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్ తెలిపారు. స్థానిక బసవేశ్వర చౌక్ నుండి సత్యనారాయణ చౌక్ వరకు 14 ఆగస్టు 2026 ఉదయం 10:00 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు , బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్ పాండు రెడ్డి, సంగారెడ్డి ఇంచార్జ్ పగడకుల శ్రీనివాస్,సీనియర్ నాయకులు కొండయ్య ,బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామయ్యా , జిల్లా సీనియర్ నాయకుడు భాస్కర్, జిల్లా మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

# సైబర్ మోసాలు, మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు**

**బిజినాపల్లి,ఆగస్టు 13 (వుదయం ప్రతినిధి)**



మండల పరిధిలోని పాలెంప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జిల్లా సైబర్ సెల్ ఆధ్వర్యంలో గురువారం "సైబర్ సెక్యూరిటీ, భద్రత, నార్కోటిక్స్,ఆంటీ డ్రగ్స్" పై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ క్రైమ్ సెల్ కానిస్టేబుళ్లు రవి దృశ్యరూప ఆధారాల ద్వారా సైబర్ నేరాల తీవ్రతను వివరించారు. "నషా ముక్త్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు "డ్రగ్స్ రహిత తెలంగాణ" మరియు "సైబర్ భద్రత" పై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగాఅదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. డిజిటల్ అరెస్ట్, పార్ట్ టైమ్ జాబ్, ఈజీ లోన్స్, ఫేక్ కాల్స్, OTP లు షేర్ చేయడం, అపరిచిత APK ఫైళ్లు ఇన్‌స్టాల్ చేయడం వంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 లేదా 112కు ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్, సిఐ అశోక్ రెడ్డి, ఎస్సై వెంకట్ రెడ్డి, జిల్లా సైబర్ సెల్ ఇంచార్జ్ ఎస్ఐ గిరి మనోహర్ రెడ్డి, కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ పి. ప్రశాంత్, ప్రొఫెసర్ కవిత, డాక్టర్ చరణ్, పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శారద, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మెమోలు నిలిపివేశారంటూ ప్రైవేట్ పాఠశాలపై ఫిర్యాదు

**గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

**గద్వాల ఆగస్టు 13 (వుదయం కరస్పాండెంట్)**



అలంపూర్ చౌరస్తాలోని ప్రైవేట్ స్మార్ట్ వైష్ణవి హైస్కూల్ యాజమాన్యంపై విద్యార్థి సంఘాల నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గత విద్యా సంవత్సరానికి సంబంధించిన మెమోలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌కు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరానికి సంబంధించి 22 మంది విద్యార్థులకు మెమోలు ఇవ్వకుండా వారి విద్యా భవిష్యత్తుకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో విద్యార్థుల అకాడమిక్ ఇయర్ నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.అనుమతులు లేకుండానే హాస్టల్ నిర్వహిస్తున్నారని, అదనపు అంతస్తుల నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. పాఠశాలలో తగిన ఆటస్థలం లేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించకుండా తక్కువ వేతనాలతో ఉపాధ్యాయులను నియమిస్తున్నారని కూడా ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు నిర్ధారణ అయితే పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. అధికారులు స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీమ్ పాషా, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొని పాఠశాలపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: యు.ఎస్.పి.సి

**29 డిమాండ్లతో తహసీల్దార్‌కు వినతి పత్రం**

**మిరుదొడ్డి, ఆగస్టు 13, వుదయం:**



ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) పిలుపు మేరకు గురువారం మిరుదొడ్డి మండల తహసీల్దార్‌కు 29 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా టి.పి.టి.ఎఫ్, యు.టి.ఎఫ్ మండల అధ్యక్షులు అందే రామచంద్రం, బద్దిరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు 2023 జూలై నుండి రావాల్సిన పి.ఆర్.సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 6 డి.ఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్, ఎయిడెడ్, గురుకుల పాఠశాలల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున, 40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి యాదయ్య, హరిప్రసాద్, శ్రీకాంత్, శ్రీనివాస్, విజయ్, అమరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి మృతి

**వైద్యుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం**

**సంగారెడ్డి వుదయం**



సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి అనిత మృతి ఘటనపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌటకూర్ మండలం బద్రిగూడెం గ్రామానికి చెందిన 33 ఏళ్ల అనిత ప్రసవం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. పెళ్లైన 12 ఏళ్ల తర్వాత గర్భం దాల్చిన అనితను కుటుంబ సభ్యులు ఎంతో ఆశతో ఆసుపత్రికి తీసుకువచ్చారని, అయితే చివరకు ఆమె మృతిచెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్యే అన్నారు.

**వైద్యుల నిర్లక్ష్యానికి పేదల ప్రాణాలే బలికావాలా?**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఘాటుగా విమర్శించారు. ఆసుపత్రుల్లో మందుల కొరత, వైద్యుల నిర్లక్ష్యం, సిబ్బంది అందుబాటులో లేకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో స్పందించకపోవడం వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు.

**నకిలీ వైద్యుల ఆరోపణలపై తనిఖీలు ఏవి?**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అర్హతలు లేని వ్యక్తులు వైద్యం అందిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కనీస తనిఖీలు నిర్వహించడం లేదని ఎమ్మెల్యే ఆరోపించారు. వైద్యం విషయంలో చిన్న నిర్లక్ష్యం కూడా ఒక మనిషి ప్రాణాన్ని బలితీసుకునే ప్రమాదం ఉంది. అలాంటి సున్నితమైన వ్యవస్థను అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఎలా నిర్వహిస్తారు? అని ప్రశ్నించారు.

**అనిత మృతిపై సమగ్ర విచారణ జరపాలి**

అనిత మృతి ఘటనపై ప్రభుత్వం వెంటనే సమగ్ర, నిష్పక్షపాత విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు. వైద్యుల నిర్లక్ష్యం నిజమని విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు, వైద్యులు, మందులు, సిబ్బంది అందుబాటుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు." ప్రభుత్వ ఆసుపత్రి అంటే పేదలకు చివరి ఆశ. ఆ చివరి ఆశనే ప్రభుత్వం దూరం చేస్తే పేదల పరిస్థితి ఏమిటి? ఆసుపత్రుల్లో నిర్లక్ష్యానికి ఇకనైనా అడ్డుకట్ట వేయాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వ్యవస్థను సహించేది లేదు" అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్ కు మెమొరండం సమర్పణ



**వెల్దండ ఆగస్ట్ 13 (వు దయం )**

విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి వెల్దండ మండల తహసిల్దార్ కార్తీక్ కుమార్ కు ఉపాధ్యాయ సంఘం నాయకులు మెమొరండాన్ని అందజేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా విద్యాశాఖలో ఉన్నటువంటి సమస్యలను త్వరగా పరిష్కరిస్తూ తక్షణమే పి ఆర్ సి, పెండింగ్లో ఉన్న డి ఎ లను మంజూరు చేయాలని కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, కేజీబీవీ, మోడల్ స్కూల్, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠంలో నేడు ప్రత్యేక పూజలు

**వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 13...**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలోనీ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లో నేడు శ్రావణమాసం గురువారం పాడ్యమి సందర్భంగా శ్రీ గురు పీఠంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో. ప్రముఖ సంఘ సేవకులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు భక్తులతో కలిసి శ్రీ గురు పీఠంలో కొలువుదీరిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామికి అభిషేకం అర్చన నిర్వహించారు. అనంతరం షిరిడి సాయిబాబాకు మధ్యాహ్నా హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం శ్రీ గురు పీఠం ట్రస్టు ద్వారా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడికి విచ్చేసిన భక్తులు మాట్లాడుతూ ఈ మహత్తరమైన మందిరాలు నిర్మించడం ఒక ఎత్తు అయితే . నిత్యం దర్శనమిస్తున్న దేవతామూర్తులు శ్రీ దత్తాత్రేయ మహాస్వామిని. షిరిడి సాయిబాబాలను చూస్తుంటే సాక్షాత్తు దివి నుండి భువికి దిగివచ్చి మనతో మాట్లాడుతున్నట్లుగా ఉందని వారు తెలిపారు. ఇంతటి మహాభాగ్యాన్ని మనందరికీ కల్పిస్తున్న శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ పెద్ద గోని జిన్నారం రమాదేవి శివకుమార్ దంపతులకు మనసారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు . మాజీ సర్పంచ్ స్వరాజ్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్ రాజం బిక్షపతి యాదవ్. మధు యాదవ్. ఆంజనేయులు యాదవ్. శివ్వంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్.BRS మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్. సత్యనారాయణ గౌడ్. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

# ధరలు పెంచి ప్రజల సంపదను కొల్లగొడుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం




**ధరలు తగ్గించాలని డిమాండ్ చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు**

**గద్వాల ఆగస్టు 13 (వుదయం కరస్పాండెంట్)**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతోందని సీపీఐ జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు తీవ్రంగా విమర్శించారు. ప్రజల సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు, మోదీ సన్నిహితులకు దోచిపెడుతూ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ధరల పెరుగుదలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైతే ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఏసు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పేరు కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భరత్, ఏఐటీయూసీ హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు బతుకన్న, కార్యదర్శి ఆంజనేయులు, సీనియర్ నాయకుడు రాజు, గుర్రం రాజు, దోలు ఆంజనేయులు, హమాలీ ఆంజనేయులు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.